JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 11-06-2026
Medchal - Malkajgiri | Thursday 11-06-2026
Follow: jayabherinews
సంపుటి : 03 | సంచిక : 10
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 10 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com



# నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు




- **ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం**

**న్యూఢిల్లీ, జూన్ 10 :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్ర లో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు.ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు.నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని రామచంద్ర రావు వివరించారు. మరోవైపు, ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా

...మిగతాది 2 లో



భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్ మెంట్ అథారిటీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నాను. హైదరాబాద్ అభివృద్ధిలో ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం, హైటెక్ సిటీ ఒక శకం ఐతే... భారత్ ఫ్యూచర్ సిటీ మరో శకానికి నాంది కాబోతోంది. ప్రజల సహకారంతో ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మిస్తాం. ప్రపంచానికి తెలంగాణను గేట్ వే గా మార్చడంలో ఫ్యూచర్ సిటీది కీలక పాత్ర.

# ఈ నగరం భవిష్యత్‌కు ఒక దిక్సూచి

ఆయా గ్రామాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు భారత్ ఫ్యూచర్ సిటీ పరిధిలోకి మరికొన్ని గ్రామాలను చేర్చుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. తీర్మానాలు చేసిన మిగతా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపే విషయాన్ని గ్రామాల వారిగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీలో రికార్డు సమయంలో నిర్మాణం పూర్తి చేసుకున్న భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ FCDA భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తర్వాత ఫ్యూచర్ సిటీకి సంబంధించిన పోర్టల్‌ను ప్రారంభించారు.

- **భవిష్యత్ తరాలకు గొప్ప ఫ్యూచర్**
- **భారత్ ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు. ప్రపంచానికీ గొప్ప నగరం**

**జయభేరి, హైదరాబాద్ :**

"ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో కలపాలని కొన్ని గ్రామాలు తీర్మానాలు చేశారు. మరి కొన్ని ప్రతిపాదనలు అందాయి. సూచనప్రాయంగా కొన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపాం. మిగతా గ్రామాలకు సంబంధించి ఫ్యూచర్ సిటీ కార్యాలయంలో గ్రామాల వారీగా చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చెప్పారు. "భారత్ ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు. ప్రపంచానికీ ఒక గొప్ప నగరంగా రాణిస్తుందనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. ఈ నగరం భవిష్యత్‌కు ఒక దిక్సూచి. కచ్చితంగా ఈ నగరం విరాజిల్లుతుంది. లేక్స్ అండ్ రాక్స్ సిటీగా, ముత్యాల నగరంగా హైదరాబాద్ నగరం ఎలా పేరుగాంచిందో భారత్ ఫ్యూచర్ సిటీ కూడా నెట్ జీరో సిటీగా కాలుష్యరహిత నగరంగా ప్రపంచంలోనే గొప్పగా రాణిస్తుంది. ఆ విధంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దుతాం" అని స్పష్టం చేశారు. వీలైనప్పుడల్లా ఫ్యూచర్ సిటీ కార్యాలయానికి వస్తాను. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వారానికోసారి ఇక్కడికి వచ్చి స్థానికుల సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తారని చెప్పారు. "ఫ్యూచర్ సిటీ మన పిల్లలకు మాత్రమే కాదు. మన పిల్లలు, వారి పిల్లలు, భవిష్యత్ తరాలకు గొప్ప ఫ్యూచర్‌ను అందించడమే కాదు. ప్రపంచానికి గొప్ప దిక్సూచిగా అందించాలని ప్రభుత్వం గొప్ప సంకల్పం తీసుకున్నది. గత డిసెంబర్‌లో పనులు ప్రారంభించుకుని సరిగ్గా 150 రోజుల్లో ఈ రోజు (జూన్ 10న) కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశాం. ఇది మా పనితనం.

...మిగతాది 2 లో

# సొంతంగానే పోటీ చేస్తాం
## క్లారిటీ ఇచ్చిన అమిత్ షా



**న్యూఢిల్లీ, జూన్ 10 :**

తెలంగాణలో బీజేపీ పార్టీ పొత్తులకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ ప్రాంతీయ పార్టీతో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు. ఒంటరిగానే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో పొత్తులు పెట్టుకోవడం వల్ల బీజేపీకి లాభం చేకూరలేదని భావిస్తున్న అధిష్ఠానం.. సొంతంగా ఎదగడంపై ఫోకస్ పెట్టింది.తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసే ఉన్నాయంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతలు పదే పదే తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయని.. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో జరిగిన అవినీతిపై నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని హస్తం పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. తాజాగా మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్ షా.. తెలంగాణలో బీజేపీ ఏ పార్టీతో పొత్తు పెట్టుకునేది లేదని స్పష్టం చేశారు. ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేసి.. తెలంగాణ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అయితే అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. ఇది ఒక సాధారణ రాజకీయ ప్రకటనగా

...మిగతాది 2 లో

2 లో

## రైతు గుండెల్లో 'ఎల్ నినో' వణుకు



# భారతీరాజాకి సీఎం విజయ్ నివాళి


- **అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాట్లు**
- **అధికారిక లాంఛనాలతో వీడ్కోలు**
- **కాలాతీత కావ్యాల సృష్టికర్త**

**చెన్నై, జూన్ 10 :**

దిగ్గజ దర్శకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత భారతీరాజా (84) మృతికి తమిళనాడు ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ప్రకటించింది. తమిళ సినిమాకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా భారతీరాజా అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, చెన్నైలోని నివాసానికి చేరుకున్న సీఎం విజయ్.. దర్శకుడి పార్థివ దేహానికి పూలమాల వేసి భావోద్వేగ నివాళులర్పించారు.దక్షిణాది చలనచిత్ర రంగంలో అద్భుతమైన చిత్రాల సృష్టికర్తగా, క్రియేటివ్ డైరెక్టర్‌గా ప్రసిద్ధి చెందిన దర్శక శిఖరం భారతీరాజా

...మిగతాది 2 లో

# అమరావతికి కేంద్రం వరాలు



- **రూ.2534 కోట్లతో సెంట్రల్ సెక్రటేరియట్**
- **కేంద్ర కేబినెట్ ఆమోదం లభించటంతో ఇప్పుడు ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం**
- **ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు**

**విజయవాడ, జూన్ 10 :**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్రం వరాలు ప్రకటించింది. బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అమరావతికి కీలక ప్రాజెక్టులను కేంద్రం ప్రకటించింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్ నిర్మాణ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.2534 కోట్లతో ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. ఏపీ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాజధాని అమరావతికి కీలక ప్రాజెక్టులను ప్రకటించింది. రూ. 2,534 కోట్లతో అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్, జీపీఆర్ఏ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి నిర్మాణం కోసం సీపీడబ్ల్యూడీ కేంద్ర మంత్రివర్గానికి ప్రతిపాదనలు పంపగా..

...మిగతాది 2 లో

2 లో

## రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

మొదటిపేజీ తరువాయి

## ఈ నగరం భవిష్యత్‌కు ఒక దిక్సూచి

మా అధికారుల వేగవంతమైన ప్రణాళిక" అని ముఖ్యమంత్రి అన్నారు. "తెలంగాణ 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడానికి భారత్ సిటీయే వేదిక కావాలి. 2034 నాటికి టోక్యో, న్యూయార్క్, సింగపూర్ నగరాలతో పోటీ పడే నగరంగా, రాబోయే 8 ఏళ్లలో సంపూర్ణంగా నిర్మించుకోవాలి. దానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చా" అని పేర్కొన్నారు. "2026 జూన్ 10వ తేదీ తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది. ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫార్మా, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హెల్త్, ఏఐ, డేటా సెంటర్స్, జీసీసీ సెంటర్స్, గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఇక్కడికి రప్పించేందుకు ఈరోజు పునాది పడింది.." అని అన్నారు. "గతేడాది గ్లోబల్ సమ్మిట్‌ను ఇక్కడే నిర్వహించాం. వచ్చే డిసెంబర్‌లో మళ్లీ ఇక్కడే గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం. ప్రపంచ దేశాలను రప్పించి వారి నుంచి పెట్టుబడులను ఆకర్షించి తద్వారా లక్షలాది మంది మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.." అని పేర్కొన్నారు. "నిన్నమొన్న కురిసిన వర్షానికి హైదరాబాద్ రోడ్లన్నీ ఎక్కడికక్కడ స్థంభించిపోయాయి. రోడ్ల మీద వర్షపు నీరు వరదలై పారింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీనికి కారణం ఎవరు. చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమణలకు గురికావడంతో నీళ్లన్నీ రోడ్లమీదకు వస్తున్నాయి. అందుకే నిర్ధాక్షిణ్యంగా అక్రమ కట్టడాలను తొలగిస్తూ పునరుద్ధరిస్తున్నాం.." అని చెప్పారు.

## అమరావతికి కేంద్రం వరాలు

బుధవారం జరిగిన కేబినెట్ భేటీలో ఇందుకు ఆమోదం లభించింది. ఇందులో భాగంగా రూ.1,299.08 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కాంప్లెక్స్, రూ.1,234.91 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం నివాస సముదాయం (జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్ కాంప్లెక్స్) నిర్మించనున్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ భవనంలో కొలువుదీరనున్నాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం మల్టీస్టోరేజ్ నివాసాలు నిర్మించనున్నారు.మరోవైపు అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టు కోసం 22.53 ఎకరాలను సీఆర్‌డీఏ ఇప్పటికే కేటాయించింది. 5.53 ఎకరాల్లో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్, 17 ఎకరాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయం నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. వీటి నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే డీపీఆర్ కూడా పూర్తి అయ్యింది. మరోవైపు అమరావతిలో ఇప్పటికే పలు కేంద్ర ప్రభుత్వ విభాగాలు, వాటి అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం ఇవన్నీ అద్దె భవనాల్లో నడుస్తుండగా సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం పూర్తి అయితే ఇవన్నీ కూడా సెక్రటేరియట్ కాంప్లెక్స్ భవనంలోకి మారనున్నాయి.సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టును పర్యావరణ హితంగా.. గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మించనున్నారు. ఐకానిక్ డిజైన్‌తో ఈ ప్రాజెక్టును నిర్మించనున్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషనింగ్, కాన్ఫరెన్స్ హాల్స్, పార్కింగ్ సౌకర్యాలు కల్పించనున్నారు.. మొత్తంగా సెంట్రల్ సెక్రటేరియట్ భవనం రాజధాని అమరావతికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ప్రభుత్వ విభాగాలు అన్నీ ఒకేచోటకు చేరటం ద్వారా పాలనలో వేగం పెరగడంతో పాటు, అన్ని సేవలూ కూడా ప్రజలకు ఒకే చోట లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కేంద్ర కేబినెట్ ఆమోదం లభించటంతో ఇప్పుడు ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరగనుంది

**నిధుల్లో ఏపీనే టాప్**

తక్కువ జనాభా ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, రాష్ట్రానికి లభిస్తున్న ప్రత్యేక ప్రయోజనాల వల్లే ఈ స్థాయిలో నిధులు మంజురవుతున్నాయని వివరించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకు రూ.7,700 కోట్లు అందాయని పెమ్మసాని వెల్లడించారు. అలాగే, రాష్ట్ర రాజధాని అమరావతిలో కీలక భవనాల నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ రాబోయే మూడేళ్లలో పూర్తి చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించనుందని ఆయన పేర్కొన్నారు. అమరావతి క్యాపిటల్ నిర్మాణం, సెంట్రల్ సెక్రటేరియట్, ఔటర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ అంశాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ అభివృద్ధిని వేగవంతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారతీరాజాకి సీఎం విజయ్ నివాళి

మరణం భారతీయ సినీ పరిశ్రమను దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొంతకాలంగా వయోవృద్ధాప్య సమస్యలు, తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంతో బాధపడుతున్న ఈ పద్మశ్రీ అవార్డు గ్రహీత, చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. భారతీయ చలనచిత్ర వ్యాకరణాన్ని మార్చేసిన లెజెండరీ డైరెక్టర్ మరణవార్త దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సినీ అభిమానులను, చిత్ర పరిశ్రమను తీవ్ర శోకసంద్రంలో ముంచెత్తింది.భారతీరాజా మరణవార్త తెలియగానే తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. చెన్నై నీలాంకరైలోని దర్శకుడి నివాసానికి స్వయంగా చేరుకున్న సీఎం విజయ్.. భారతీరాజా పార్థివ దేహానికి పూలమాల వేసి చేతులు జోడించి అంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదారుస్తూ తన గాఢ సానుభూతిని తెలియజేశారు. తమిళ సినిమా రంగానికి పితామహుడి లాంటి వ్యక్తిని కోల్పోయామంటూ సీఎం విజయ్ భావోద్వేగానికి గురైన విజువల్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**అధికారిక లాంఛనాలతో వీడ్కోలు**

తమిళ చలనచిత్ర పరిశ్రమకు, కళారంగానికి భారతీరాజా చేసిన అసమానమైన సేవలకు గుర్తింపుగా ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ ప్రకటించారు. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపక అధ్యక్షుడైన భారతీరాజాకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రభుత్వ గౌరవ వందనాన్ని కల్పించాలని ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు తక్షణమే స్పందించిన సీఎం విజయ్.. ఈ గౌరవప్రదమైన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ భారతీరాజా సేవలను స్మరించుకుంది. 2020లో పలువురు ప్రముఖ నిర్మాతలను ఏకం చేస్తూ భారతీరాజా స్థాపించిన 'TFAPA' సంస్థ ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వం వల్లే నేడు 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలతో బలమైన శక్తిగా ఎదిగిందని పేర్కొంది.

**కాలాతీత కావ్యాల సృష్టికర్త**

1977లో వచ్చిన '16 వయతినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు') చిత్రంతో దర్శకుడిగా పరిచయమై అప్పటివరకు ఉన్న ట్రెండ్‌ను సమూలంగా మార్చేశారు భారతీరాజా. తెలుగు చిత్రసీమతోనూ ఆయనకు విడదీయరాని బంధం ఉంది. తెలుగులో ఆయన తెరకెక్కించిన క్లాసిక్ ప్రేమకావ్యం 'సీతాకోకచిలుక' ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డుతో పాటు నంది పురస్కారాన్ని కూడా గెలుచుకుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు మొత్తం 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. దర్శకుడిగానే కాకుండా, నటుడిగానూ ఎన్నో అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న భారతీరాజా.. నిర్మాతలు, దర్శకులు, నటుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారు.

# రైతు గుండెల్లో 'ఎల్ నినో' వణుకు

ఈ వేసవిలో ఒకే ఆకాశం వైపు చూసే రెండు వేర్వేరు నగరాలు భిన్నమైన విధిని ఎదుర్కోబోతున్నాయి. ఒక నగరం చుక్క వర్షం కోసం అల్లాడిపోతుంటే, మరో నగరం జలమయమైపోనుంది. పసిఫిక్ మహాసముద్రంలో వేగంగా బలపడుతున్న 'ఎల్ నినో' విపత్తు ప్రపంచ వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సంచలన హెచ్చరికలు జారీ చేసింది.ప్రపంచ వాతావరణ గమనాన్ని శాసించే పసిఫిక్ మహాసముద్రం ప్రస్తుతం తీవ్రమైన ఉష్ణోగ్రతతో రగిలిపోతోంది. దీనినే శాస్త్రవేత్తలు 'ఎల్ నినో' లేదా 'ఎన్సో' ఉష్ణ దశగా పిలుస్తారు. పసిఫిక్ మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. ఈ వేడి కారణంగా వర్షాన్ని మోసుకెళ్లే గాలుల దిశ మారిపోతుంది. ఫలితంగా కొన్ని ప్రాంతాల నుంచి మేఘాలు పూర్తిగా దూరమైపోతుంటే, మరికొన్ని ప్రాంతాలపైనే కేంద్రీకృతమై ముంచెత్తుతున్నాయి. 'నినో 3.4 ఇండెక్స్' ప్రకారం ఉష్ణోగ్రత 0.5 డిగ్రీల సెల్సియస్ దాటితేనే ప్రమాదకరం. అయితే ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు మధ్య ఇది ఏకంగా 1.8 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకోనుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.భారత దేశం ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో తీవ్రమైన పొడి వాతావరణాన్ని, కరవు పరిస్థితులను ఎదుర్కోబోతోంది. భారత వాతావరణ శాఖ (సమాచారంతో కూడిన అంతర్జాతీయ నివేదికల ప్రకారం.. ఈసారి దేశంలో సాధారణం కంటే చాలా తక్కువగా, అంటే కేవలం 90 శాతం మాత్రమే రుతుపవన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందిముఖ్యంగా తెలుగు రాష్ట్రాల రాజధాని హైదరాబాద్‌తో పాటు దేశ రాజధాని ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి మహానగరాల్లో వర్షాలు ముఖం చాటేయనున్నాయి. కేవలం ఈశాన్య భారత ప్రాంతాలు మాత్రమే ఈ ముప్పు నుంచి కొంతవరకు తప్పించుకోగలవని అంచనా. కేవలం భారత్‌లోనే కాదు.. ఆఫ్రికాలోని అడిస్ అబాబా, లాగోస్, బ్రెజిల్‌లోని రెసిఫె, ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాలు కూడా చుక్క వాన కోసం ఎదురుచూడక తప్పని పరిస్థితి నెలకొంది. ఎల్ నినో అంటే ప్రపంచవ్యాప్తంగా వర్షాలు ఆగిపోవడం కాదు.. వర్షం పడే ప్రాంతాలు మారిపోవడం.



భూమిపై ఒకవైపు కరవు తాండవిస్తుంటే, మరోవైపు కొన్ని నగరాలు జలదిగ్బంధంలో చిక్కుకోనున్నాయి. సాధారణంగా అత్యంత పొడిగా ఉండే ఈక్వెడార్ తీర ప్రాంతాల్లో ఈసారి భారీ వర్షాలు కురవనున్నాయి. అలాగే దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్, హరారే వంటి నగరాల్లో శీతాకాలంలో ఊహించని రీతిలో రికార్డు స్థాయి కుండపోత వర్షాలు పడతాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. "ఎల్ నినో ప్రభావం కేవలం పసిఫిక్ సముద్రానికే పరిమితం కాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజల ఆహార భద్రతను, తాగునీటి లభ్యతను, జీవనోపాధిని దెబ్బతీస్తుంది" అని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సెక్రటరీ జనరల్ సెలెస్టే సౌలో స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలలు ప్రపంచంలోని వివిధ నగరాలకు అత్యంత కీలకమైనవి. ప్రభుత్వాలు ఇప్పటి నుంచే నీటి సంరక్షణ, కరవు నివారణ చర్యలు చేపట్టకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవు.నైరుతి రుతుపవనాలు పశ్చిమ తీరం వెంబడి, అంతర్గత ద్వీపకల్పంలోకి చకచకా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే గోవా మొత్తాన్ని చుట్టేసిన ఈ పవనాలు.. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి. తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, మణిపూర్‌లలో కూడా ఇవి ప్రవేశించాయి. భారత వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం మహారాష్ట్రలోని దేవ్‌గఢ్, కర్ణాటకలోని కొప్పల్, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం మీదుగా చెన్నై, ఐజ్వాల్ వరకు సాగుతోంది. రాబోయే రెండు మూడు రోజుల్లో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని మరికొన్ని ప్రాంతాలకు ఇవి పూర్తిగా విస్తరించడానికి వాతావరణం ఎంతగానో అనుకూలంగా ఉంది. ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మీదుగా దట్టమైన కారుమేఘాలు కమ్ముకున్నాయి. ఈ ప్రాంతాల్లో రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి ఇవి స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. భానుడి భగభగలకు అల్లాడిన భూమి, ఈ మేఘాల రాకతో చల్లబడనుంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో ముందస్తు వర్షాలు కూడా మొదలయ్యాయి. రుతుపవనాల రాక సంతోషాన్నిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ వాతావరణ సూచీలు ఇస్తున్న సంకేతాలు శాస్త్రవేత్తలను, వ్యవసాయ రంగ నిపుణులను కలవరపెడుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఎల్ నినో పరిస్థితులు రోజురోజుకూ బలపడుతున్నట్లు అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎల్ నినో ప్రభావం గనుక పెరిగితే, అది రుతుపవనాల తీవ్రతను తగ్గించి, దేశంలో వర్షపాతాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఎల్ నినో కాలంలో రుతుపవనాలు సకాలంలో వచ్చినప్పటికీ, మధ్యలో సుదీర్ఘ పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇది విత్తనాలు వేసి ఆశగా ఎదురుచూసే రైతులకు పెద్ద శాపంగా మారుతుంది. ముఖ్యంగా వర్షాధార పంటలపై ఆధారపడే మెజారిటీ భారతీయ వ్యవసాయ రంగానికి ఇది గండంగా మారే అవకాశం ఉంది.రుతుపవనాల ముందడుగు ప్రస్తుతానికి ఊరటనిస్తున్నా, ముంచుకొస్తున్న ఎల్ నినో ముప్పును తక్కువగా అంచనా వేయలేం. రాబోయే రోజుల్లో వర్షాల విస్తరణ, వాటి తీవ్రతను బట్టే ఈ ఏడాది దేశ వ్యవసాయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. రైతాంగం వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తదనుగుణంగా పంటల ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం అత్యంత అవసరం...

# రేవంత్ పాలనలో నిత్యం ఆడబిడ్డలపై అఘాయిత్యాలే

- **ఖమ్మం బాలిక పై దురాగతం, మల్కాజ్ గిరిలో మహిళ కాల్చివేత ఘటనలు తీవ్రంగా కలిచివేశాయి**
- **సీఎం రేవంత్ రెడ్డి పాలనపై పట్టు కోల్పోయారు**
- **మహిళలపై అఘాయిత్యాలకు ప్రభుత్వానిదే బాధ్యత**
- **తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

**జయభేరి, హైదరాబాద్ :**

రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై నిత్యం అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక చోట మహిళపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఖమ్మం నగరంలో 12 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టి ఆ బాలికను నాలుగో అంతస్తు నుంచి తోసేసి హత్య చేయాలని ప్రయత్నించిన ఘటన దారుణమని కవిత అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోనే ఇలాంటి దారుణాలు జరుగుతుంటే మారుమూల ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రత సంగతేంటనీ ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యం ఘటనలో నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. అటు మల్కాజ్ గిరిలో ఓ వ్యక్తి తన భార్యను తుపాకీ తో




కాల్చి చంపిన ఘటన దారుణమన్నారు. మూడు నెలల క్రితమే నిందితుడు తన భార్యను కాల్చి చంపుతానంటూ బహిరంగంగా బెదిరించాడని కవిత గుర్తు చేశారు. అప్పుడే పోలీసులు స్పందించి చర్యలు తీసుకునే ఉంటే ఓ మహిళ నిండు ప్రాణం బలయ్యేదని కాదన్నారు.

**సీఎం పాలనపై పట్టుకోల్పోయారు**

మహిళల నేరాలను అరికట్టటంలో రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారని కవిత అన్నారు. ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగా మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పాయని...ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనలే అందుకు సాక్ష్యమని కవిత అన్నారు. పాలన పై సీఎం రేవంత్ రెడ్డి పట్టు కోల్పోయారని కవిత విమర్శించారు. ఇకనైనా మేల్కొని మహిళల రక్షణ పై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఖమ్మం, మల్కాజ్ గిరి ఘటనల్లో నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

చివరి శ్వాస వరకు ప్రజా సమస్యలపై పోరాడారు

తెలంగాణ ఉద్యమకారుడు, సోషలిస్ట్ నాయకుడు మురళీధర్ దేశ్ పాండే మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వారి మృతి తెలంగాణ సమాజానికి, ముఖ్యంగా కళాకారుల లోకానికి తీరని లోటన్నారు. కొత్త పేట్ లోని మురళీధర్ దేశ్ పాండే గారి నివాసం లో ఆయన పార్థివ దేహానికి బుధవారం కవిత నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జానపద, సాంస్కృతిక కళాకారులను ఏకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. కళాకారుల హక్కుల కోసం, వారి గుర్తింపు, సంక్షేమం కోసం చివరి శ్వాస వరకు కొట్లాడరన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తిన సోషలిస్టు నాయకుడు మురళీధర్ దేశ్‌పాండే గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, తోటి ఉద్యమకారులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సొంతంగానే పోటీ చేస్తాం

కాకుండా.. దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని విస్తరించేందుకు బీజేపీ అవలంబిస్తున్న దీర్ఘకాలిక వ్యూహానికి సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణలో ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. సొంతంగానే బీజేపీని నిలబెట్టాలని దృష్టి పెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు జరిగే ప్రతి రాష్ట్రంలో ఒంటరిగానే పోటీ చేసి.. బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తాజాగా అమిత్ షా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే దక్షిణాది రాష్ట్రాలు.. మరీముఖ్యంగా తెలంగాణపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని కూడా అమిత్ షా తేల్చి చెప్పినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బీజేపీ.. ఎక్కువకాలం ప్రాంతీయ పార్టీలపై ఆధారపడటం వల్ల.. స్వతంత్రంగా బలాన్ని పెంచుకోలేకపోయామనే భావన బీజేపీ అగ్రనాయకత్వానికి వచ్చిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అందుకే ఇతర పార్టీలపై ఆధారపడకుండా.. బీజేపీ బలాన్ని సొంతంగా పెంచాలని యోచిస్తున్నట్లు అమిత్ షా వ్యాఖ్యలు అర్థం చేసుకోవాలని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల.. అప్పటికప్పుడు ఎన్నికల సమయంలో కొన్ని సీట్లు, ఇతర పార్టీలతో కలిసి అధికారంలోకి వచ్చినప్పటికీ.. దీర్ఘకాలంలో మాత్రం అవి బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నాయనే ఆలోచనకు బీజేపీ వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే పొత్తుల ద్వారా సీట్లు, అధికారాన్ని దక్కించుకోవడం కంటే.. కాస్త ఆలస్యమైనా సరే సొంతంగా కేడర్, ఓటు బ్యాంకును సాధించాలనే లక్ష్యంతో కమలం పార్టీ అడుగులు వేస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. జాతీయ పార్టీగా ఉన్న శాశ్వతంగా నిలదొక్కుకోవాలంటే.. ఇతర పార్టీలపై ఆధారపడకుండా సొంత బలంతో ఎదగాల్సిందేననే బీజేపీ నాయకత్వం ఆలోచిస్తుందని అభిప్రాయపడుతున్నారు. అమిత్ షా చేసిన ప్రకటనతో ఇప్పుడు తెలంగాణలో త్రిముఖ పోరు నెలకొననుంది.

నిజంగానే బీజేపీ పొత్తులు లేకుండా ఎన్నికల బరిలోకి దిగితే.. తెలంగాణ రాజకీయాలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోరుగా కొనసాగనున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## 4,399 రోజులు ప్రధానిగా సేవలు

పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**బాబు, లోకేష్ శుభాకాంక్షలు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగుతూ ఒక చారిత్రక మైలురాయిని అందుకున్న సందర్భంగా మోదీకి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కేవలం దేశాన్ని పాలించడమే కాకుండా, దాని గతిని మార్చే కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరని చంద్రబాబు కొనియాడారు.గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందించారని, ఈ ప్రయాణంలో ప్రతి స్థాయిలో భారతదేశాన్ని మార్చడానికి విశేషంగా కృషి చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. సామాన్యుడి జీవితం నుంచి ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠ వరకు ప్రతి అంశంలోనూ ఆయన ముద్ర ఉందని వివరించారు. "ఇంట్లోని మంచినీటి కుళాయి నుంచి చంద్రయాన్ విజయం వరకు, పొలంలోని రైతు ఆకాంక్షల నుంచి సరిహద్దులోని సైనికుడి ధైర్యం వరకు.. ప్రగతి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా మోదీ చూశారు" అని అన్నారు.బలహీన వర్గాలకు మద్దతిస్తూనే, ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధికి బాటలు వేయడం ఆయన పాలనలోని ప్రత్యేకత అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మోదీ నాయకత్వంలో నేడు భారతదేశం తన భవిష్యత్తుపై మరింత విశ్వాసంతో, లక్ష్యాలపై మరింత ఆశావహ దృక్పథంతో ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున మోదీకి మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వికసిత భారత్ అనే మోదీ దార్శనికతకు అనుగుణంగా స్వర్ణాంధ్రను నిర్మించేందుకు తాము కట్టుబడి ఉన్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**మోదీ రికార్డు అనితరసాధ్యం: నారా లోకేశ్**

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి కొనసాగుతుండడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా ఎన్నికై, దేశాన్ని అత్యధిక కాలం పాలించిన నేతగా మోదీ నిలవడం చరిత్రాత్మకమని అన్నారు.ఈ విషయంపై నారా లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "మన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించి మోదీ నెలకొల్పిన ఈ రికార్డు అనితరసాధ్యం" అని కొనియాడారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక అజేయశక్తిగా సగర్వంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అవకాశాలు, గౌరవం కల్పించడంతో పాటు, దేశాన్ని స్వావలంబన, సాధికారత దిశగా నడిపించిన ఘనత మోదీకే దక్కుతుందని లోకేశ్ ప్రశంసించారు. మోదీ సమర్థవంతమైన నాయకత్వానికి జేజేలు పలుకుతున్నట్లు ఆయన తన ప్రకటనలో వివరించారు.

# ప్రతి పల్లెలో కాంతి వెలుగులు

- నాగులపల్లిలో నూతన ఐమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ "నవీన్ కుమార్ రెడ్డి"
- గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా
- ప్రతి పల్లెలో కాంతి వెలుగులు నిండాలి



**జయభేరి, షాద్ నగర్, జూన్ 10 :**

ప్రతి పల్లెలో కాంతి వెలుగులు నింపాలని లక్ష్యంతో గ్రామాలలో భారీ ఐ మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మాస్ట్ లైట్లను ఆయన చేతులమీనంగా ప్రారంభించారు. నాగులపల్లి ముఖ్య కూడలిలో నూతన కాంతులు వెరసిల్లవని గ్రామ ప్రజలు నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి పల్లెలో కాంతి వెలుగులు నింపాలని



లక్ష్యంతో గ్రామాలలో భారీ ఐ మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ మాస్ట్ లైట్లను, సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆయన చేతులమీనంగా ప్రారంభించారు. నాగులపల్లి ముఖ్య కూడలిలో నూతన కాంతులు వెరసిల్లవని గ్రామ ప్రజలు నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... నాగులపల్లి గ్రామానికి కావలసిన ఏ అభివృద్ధి కార్యక్రమాలకైనా తన సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తారని స్పష్టం చేశారు. 1వవార్డులో నూతన బోరుకు తన సహకారాన్ని అందిస్తానని అన్నారు. గ్రామానికి మరిన్ని ఐమాస్ట్ లైట్లు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, అదేవిధంగా గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తను విలయ వేల ముందు ఉండి ప్రజల అభివృద్ధికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ సుమన్ గౌడ్,వార్డు సభ్యులు రజిత శేఖర్,గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మైనర్ పై అత్యాచార కేసు రాయాలంటే రూ.10 వేలు లంచం

- డిమాండ్ చేసిన పోలీసులు

**జయభేరి, కలబుర్గి :**

చెత్త ఏరుకునే మహిళ కుమార్తె (మైనర్)పై అత్యాచారం జరిగింది. ఈ కేసులో చార్జ్షీట్ వేయాలని, మీకు అనుకూలంగా రాయాలంటే రూ.10 వేలు లంచం ఇవ్వాలని స్టేషన్ అధికారిణి జ్యోతి, ఏఎస్సై శివశరణప్ప బాలిక తల్లిని డిమాండ్ చేశారు. కూతురిపై అఘాయిత్యం జరిగి బాధపడుతుంటే, కర్ణాటకలోని కలబురగిలోని స్టేషన్ బజార్ పోలీసులు డబ్బుల కోసం వేధించడంతో ఆమె వేదనకు గురైంది. దీంతో కొందరు సామాజిక కార్యకర్తల సాయంతో లోకాయుక్తను ఆశ్రయించింది. ఆమె నుంచి జ్యోతి లంచం తీసుకుంటుండగా లోకాయుక్త పోలీసులు దా..డి చేశారు. లంచం తీసుకుంటూ మహిళా కానిస్టేబుల్ జ్యోతి లోకాయుక్తకు చిక్కగా, ఏఎస్సై శివశరణప్ప పరారయ్యాడు.

## మహిళ అదృశ్యం



**జయభేరి, హయత్‌నగర్ :**

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యం కేసు నమోదైంది. బంజారా కాలనీకి చెందిన కమావత్ శ్యామ్‌లాల్ (40) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, అతనికి మొగ్లీ దేవి (35)తో ఇరవై సంవత్సరాల క్రితం వివాహం కాగా ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. జూన్ 10న ఉదయం దంపతులు బంజారా కాలనీలోని తమ లక్ష్మీ కిరాణా షాపుకు వెళ్లారు. ఉదయం 10 గంటల సమయంలో శ్యామ్‌లాల్ పనిమీద బయటకు వెళ్లగా, 11:30 గంటలకు మొగ్లీ దేవి ఇంటికి వెళ్తున్నట్లు ఫోన్‌లో తెలిపింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పిల్లలను సంప్రదించగా ఆమె ఇంటికి చేరుకోలేదని తెలిసింది. దీంతో ఇంటికి వెళ్లి చూడగా మొగ్లీ దేవి తన దుస్తులు, మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లిపోయినట్లు గుర్తించారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. ఈ ఘటనలో సురేష్ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడంతో హయత్‌నగర్ పోలీసులు క్రైం నం. 993/2026 కింద మహిళ అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మురుగు నీరు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- శ్రీనగర్ కాలనీ డ్రైనేజీ సమస్యపై వేగంగా స్పందించిన కాంగ్రెస్ నాయకులు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) – శాశ్వత పరిష్కారానికి హామీ ఇచ్చిన HMWS&SB అధికారులు

**జయభేరి, ఉప్పల్ :**



బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ 6వ లేన్‌లో నెలకొన్న తీవ్రమైన డ్రైనేజీ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్త ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) స్పందించి స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజీ లైన్‌లో ఏర్పడిన అడ్డంకులు, అవుట్‌లెట్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల మురుగు నీరు ఇళ్లలోకి తిరిగి వస్తుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇర్షాద్ ఖాన్ గుర్తించి వెంటనే ఈ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన పరమేశ్వర్ రెడ్డి వెంటనే HMWS&SB అధికారులతో మాట్లాడి అత్యవసర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇర్షాద్ ఖాన్ నిరంతర ఫాలోఅప్ ఫలితంగా మరుసటి రోజే ఉప్పల్ HMWS&SB మేనేజర్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకుని, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు వెంటనే కాలనీలోని డ్రైనేజీ లైన్లను శుభ్రపరచడం, మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు మరమ్మతులు చేపట్టాలని నిర్వహణ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఈ సమస్యపై ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైతే కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటు ద్వారా శాశ్వత పరిష్కారం కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందించిన ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు అధికారులు వేగంగా స్పందించడం సంతోషకరమని పేర్కొన్నారు. శ్రీనగర్ కాలనీ ప్రజలు కూడా సమస్యపై తక్షణ స్పందన చూపిన కాంగ్రెస్ నాయకత్వానికి, HMWS&SB అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రజలతో కలిసి నిరంతరం ఫాలోఅప్ చేస్తానని ఇర్షాద్ ఖాన్ హామీ ఇచ్చారు. "ప్రజల సమస్యలే మా ప్రాధాన్యత... ప్రజల కష్టాలకు పరిష్కారం చూపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రతి ఇంటికి ఉపశమనం కలిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పేర్కొన్నారు.

## గ్రాండ్యూర్ వెంచర్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

- ఏనుగు సుదర్శన్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ పట్టణంలోని గ్రాండ్యూర్ వెంచర్‌ను "ప్రొహిబిటెడ్" జాబితాలో చేర్చడంతో అక్కడి ప్లాట్ యజమానులు, గృహ యజమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బాధితుల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన బుధవారం గ్రాండ్యూర్ వెంచర్‌ను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం మేడ్చల్ తహసీల్దార్‌ను కలిసి సమస్యపై చర్చించిన సుదర్శన్ రెడ్డి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన డబ్బుతో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు నేడు అనిశ్చితిలో పడటం బాధాకరమని ఆయన అన్నారు. ప్రజల ఆస్తి హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారంలో జాప్యం జరిగితే భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యమని, బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ అధ్యక్షురాలు శైలజా రినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమదాస్, ఉపాధ్యక్షులు మైసర్ రాజు, కార్యదర్శి విష్ణుమూర్తి గౌడ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొజ్జ రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు బుజ్జా వంశీధర్ రెడ్డి, సీహెచ్ శ్రీపాల్ రెడ్డి, మహేష్ గౌలికర్‌తో పాటు ప్లాట్ యజమానులు శ్రీనివాస్, సంజయ్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరీశుడి సేవలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 10 :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దర్శించుకున్నారు. బుధవారం యాదగిరిగుట్టకు వచ్చిన ఆయన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణి -భరత్ గౌడ్



**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 10:**

యాదగిరిగుట్ట పట్టణంలోని సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్ తెలిపారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని 10,11,12 వార్డులలో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తామని తెలిపారు. సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్2026,జల్ సంచయ్ జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాలువలు శుభ్రం చేయడం, పూడిక తీయు పనులు, వర్షాకాల సంసిద్ధతపై కార్యాచరణ ప్రణాళిక, మంచి నీటి సరఫరా, నిర్వహణ, నీరు నిల్వ ప్రాంతాల నివారణ, పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, వీధి దీపాలు, మొక్కలు, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలు, ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై చర్చించినట్లు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్ తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని డ్రైనేజీ,రోడ్లు,నీటి సమస్య లేకుండా చూస్తామని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బరిగే రమ్యరాంచందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ గణేష్‌నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్, బబ్బూరి శ్రీధర్,బూడిద మధు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రహీమసలాం, గౌళికార్ అరుణ రాజేష్, కాంగ్రెస్ పార్టీ హెల్త్ విభాగం జిల్లా చైర్మన్ డాక్టర్. గిరిధర్, వివిధ శాఖల అధికారులు, ఆయా వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం చేసిన సర్పంచ్



**జయభేరి, గజ్వెల్ (వర్గల్) జూన్ 10 :**

మండల కేంద్రంలోని వెలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఘనమైన ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు పదో తరగతి విద్యార్ధిలో టి. చిత్ర 537, సస్విక 534 సాధించడం ఇదే మొదటిసారన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ర్యాంక్ రావడం చాలా గొప్ప విషయమాన్నారు. ప్రయివేట్ పాఠశాల కు దీటుగా మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.అంతకు ముందు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్యను అనుమానంతో కాల్చి చంపిన భర్త



**జయభేరి, మల్కాజిగిరి :**

మల్కాజిగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానంతో భర్త రివాల్వర్‌తో కాల్పులు జరిపి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు నిషా రాణిగా గుర్తించారు. నిందితుడు అరుణ్ గతంలో అక్రమంగా రివాల్వర్ కలిగి ఉన్న కేసులో అరెస్టై జైలు శిక్ష అనుభవించి, ఇటీవలే బెయిల్‌పై విడుదలైనట్లు సమాచారం. తన మొదటి భార్యకు విడాకులు ఇచ్చిన అరుణ్, ఆమె సొంత చెల్లెలైన నిషా రాణిని ఐదేళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. అయితే కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న అతడు, అదే కారణంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య అనంతరం పరారీలో ఉన్న నిందితుడి కోసం మల్కాజిగిరి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.


# ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజేపి నాయకులు

- 4399 రోజులు పరిపాలన పూర్తి చేసుకున్న మోదీ

**జయభేరి, పరకాల, జూన్ 10:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు, బిజెపి పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నేడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భారతదేశం మరింత ప్రగతి సాధించాలని ప్రార్థనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలపై నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచంద్ర రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా మరింత పెరిగిందని, అభివృద్ధి, సుపరిపాలనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు ఆశగా చూస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వచ్చి, కేంద్రం-రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడటం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు మరింత చేరువ కావాలంటే రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతీ లాల్ పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ కుక్కల విజయ్ కుమార్, బెజ్జంకి పూర్ణాచారి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, నాయకులు కాచం గురు ప్రసాద్, ఎర్ర రామన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘు పురుషోత్తం, జిల్లా నాయకులు మార్త రాజభద్రయ్య, కొలనుపాక భద్రయ్య, మెంతుల సురేష్, బాసాని సోమరాజు, సూర్యదేవర సదానందం, కానుగుల గోపీనాథ్, వెలిశెట్టి శారద, సారంగ నరేష్, శివకుమార్, పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గుండ్లపోచంపల్లి నాయకురాలు శ్రీలత శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ 2వ వార్డు కౌన్సిలర్ లక్కారెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డీసీసీ) అధ్యక్షుడికి ఆమె రాజీనామా లేఖ సమర్పించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీలత శ్రీనివాస్ రెడ్డి, దాదాపు ఆరు సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పనిచేశారని తెలిపారు. అయితే ఇటీవల పార్టీ వ్యవహారాల్లో తనకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత లభించడం లేదని భావించి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని పార్టీ నాయకత్వాన్ని కోరారు. ఈ రాజీనామా స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆమె తదుపరి రాజకీయ అడుగులపై ఆసక్తి నెలకొంది.

## సీఎం పర్యటనతో ఉప్పల్ కు ఒరిగిందేమిటి?

- బీజేపీ ప్రజా పోరు దీక్ష



**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రజల సమస్యలపై ఎలాంటి స్పష్టమైన హామీలు ఇవ్వలేదని ఆరోపిస్తూ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు "ప్రజల కోసం – ప్రగతి కోసం" ప్రజా పోరు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల ఏర్పాటు, డ్రైనేజ్ ఆధునీకరణ, ఉప్పల్ భాగాయత్ భూ యజమానుల సమస్యల పరిష్కారం, బస్ టెర్మినల్ నిర్మాణం, మంచినీటి సరఫరా, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి కీలక అంశాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అలాగే చర్లపల్లి రైల్వే టెర్మినల్ అప్రోచ్ రోడ్డు పనులు ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉప్పల్ అభివృద్ధి కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కలెక్టరేట్ ఎదుట సిపిఐ ధర్నా




**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ నేతలు ధర్నా నిర్వహించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయినా సామాన్య ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. పెరుగుతున్న ధరల భారం కారణంగా మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు దోహదపడతాయి



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 10 :**

గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలు దోహదపడతాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. బుధవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బద్దూ తండా, మల్కాపూర్, మాదాపూర్, గోపాల్పూర్, నాగాయపల్లి, వాసాలమర్రి, గంధ మల్ల, రామోజీ నాయక్ తండ, రాంపూర్ తండాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత సురక్షిత త్రాగునీటి నిర్వహణ, గణ ద్రవ వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ వన సంరక్షణ, మొక్కల పెంపకం ,వనమహోత్సవం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, వరద నిర్వహణ భద్రత కార్యక్రమాలపై గ్రామ సభల్లో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్పంచులు మోతీరాం నాయక్ ,సోన్నాయిల రఘు, సీత రాజు, బానోతు రాజశేఖర్, పుట్ట సాయిలు, దొమ్మాట అనురాధ బాబు, బొత్త రాములు, సతీష్ ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అనంతరెడ్డి, ఏఈపిఆర్ చక్రధర్, ఇరిగేషన్ ఏఈ మనోహర్, హౌసింగ్ ఏఈ నరేష్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

# గృహ కార్మికుల నియామకంలో అప్రమత్తంగా ఉండాలి

- మేడ్చల్ సిఐ సత్యనారాయణ

**జయభేరి, మేడ్చల్ :**



గృహ కార్మికులను నియమించుకునే విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఇంటి పనివారు, కేర్‌టేకర్లు, గృహ సహాయకులుగా పనిచేస్తూ కొందరు నేరాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవల వెలుగులోకి రావడంతో ఈ మేరకు అవగాహన నోటీసును విడుదల చేశారు. పోలీసుల సమాచారం ప్రకారం, కొందరు వ్యక్తులు ఇంటి యజమానుల నమ్మకాన్ని సంపాదించి ఇళ్లలో ప్రవేశం పొంది, అనంతరం దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాభం కోసం చేసిన హత్య కేసుతో పాటు మూడు కేసులు నమోదైనట్లు తెలిపారు.

గృహ కార్మికులను నియమించుకునే ముందు వారి పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలు, ఫోటోలు, మొబైల్ నంబర్లు, శాశ్వత చిరునామాలను తప్పనిసరిగా ధ్రువీకరించాలని సూచించారు. అలాగే వారి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని, ఇంటి భద్రత కోసం సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.

విలువైన వస్తువులు, లాకర్లు, సున్నితమైన ప్రాంతాలకు గృహ కార్మికుల ప్రవేశాన్ని పరిమితం చేయాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించేందుకు 87126 63280, 87126 63281, 87126 63289 నంబర్లను పోలీసులు విడుదల చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు ధ్రువీకరణ ప్రక్రియలను తప్పనిసరిగా పాటించాలని సిఐ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# సెంట్రింగ్ రేట్ల పెంపుపై బిల్డర్స్ అసోసియేషన్ ఆందోళన

- నిర్మాణ రంగాన్ని కాపాడాలని యాటవెల్లి హన్మంత్ రెడ్డి విజ్ఞప్తి

**జయభేరి, మేడ్చల్ :**



నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఏకపక్షంగా భారీగా రేట్లు పెంచడంపై బిల్డర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధి యాటవెల్లి హన్మంత్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో, నిర్మాణ రంగ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా, పరస్పర చర్చలు జరపకుండానే రేట్ల పెంపు నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం సిమెంట్, స్టీల్, ఇసుక, రవాణా తదితర నిర్మాణ సామగ్రి ధరలు ఇప్పటికే భారీగా పెరిగాయని, ఈ పరిస్థితుల్లో సెంట్రింగ్ రేట్ల పెంపు వల్ల బిల్డర్లు, గృహ యజమానులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. దీంతో నిర్మాణ పనులు మందగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ రంగం వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించే ప్రధాన రంగమని, మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు, హెల్పర్లు, రవాణా కార్మికులు తదితర అనుబంధ వృత్తుల జీవనాధారం ఈ రంగంపైనే ఆధారపడి ఉందని తెలిపారు. అందువల్ల ఏ ఒక్క వర్గం తీసుకునే నిర్ణయాలు మొత్తం రంగంపై ప్రభావం చూపుతాయని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సంక్షేమానికి బిల్డర్స్ అసోసియేషన్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే ఒక వర్గం డిమాండ్లను నెరవేర్చే క్రమంలో మరో వర్గాన్ని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి పరస్పర చర్చలు, అవగాహన, సహకారమే మార్గమని పేర్కొన్నారు. నిర్మాణ రంగంలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖలు దృష్టి సారించి సమగ్రంగా సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని బిల్డర్స్ అసోసియేషన్ కోరింది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 10 :**



రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు ఏకగ్రీవంగా నియమించారు. ఇంద్రనగర్ గ్రామ అధ్యక్షునిగా సికోటి కిషన్ ,గంధ మల్ల అధ్యక్షునిగా గజం వంశీ కుమార్, వీరారెడ్డిపల్లి అధ్యక్షునిగా దొనికేన బాబు, తిరుమలపురం అధ్యక్షునిగా చాడ కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ అధ్యక్షునిగా పవన్ రాజ్ , గంధ మల్ల గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలుగా సాప పెద్దగొల్ల మమత మమత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేయాలని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు .ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులకు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, సర్పంచ్ల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శి భూక్య రాజారామ్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, సర్పంచ్లు బొత్త రాములు, తునికి లక్ష్మీ రాంరెడ్డి, దొంకేనా లక్ష్మీ వెంకటేష్, శివరాత్రి లావణ్య జహంగీర్, మార్కెట్ డైరెక్టర్ పట్టు నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్, ఎలగల వెంకటేష్, సడల కనకయ్య, ధనుంజయ, నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, సముద్రాల వెంకటేష్, కృష్ణ, సింగం శ్రీను, కాడాయ్యా తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యం

**జయభేరి, హయత్‌నగర్ :**

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం కేసు నమోదైంది. కుంట్లూర్‌లోని ఇష్టకామేశ్వరి కాలనీకి చెందిన ఎద్మల్ల అశోక్ (48) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, అతని కుమారుడు బాలవేణు (20), జెప్టోలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. జూన్ 10న ఉదయం 6:30 గంటల సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న బాలవేణును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లినట్లు అతని కుమార్తె నిక్షిత కుటుంబ సభ్యులకు తెలిపింది. ఆ సమయంలో ఫిర్యాదుదారుడు వాకింగ్‌కు వెళ్లగా, అతని భార్య జీహెచ్ఎంసీ పనులకు వెళ్లినట్లు పేర్కొన్నారు. అనంతరం బాలవేణు మొబైల్ ఫోన్‌కు పలుమార్లు సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు హయత్‌నగర్ పోలీసులు క్రైం నం. 995/2026 కింద వ్యక్తి అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## అంబులెన్స్లోనే సుఖప్రసవం

- 108 సిబ్బంది సమయస్ఫూర్తితో తల్లీబిడ్డలు క్షేమం



**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం ప్రాంతానికి చెందిన నిషా భాను (27), రెండో కాన్పు సమయం రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నాగరాజు, పైలట్ ఉపేందర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గర్భిణిని ఆస్పత్రికి తరలించడం ప్రారంభించారు. అయితే మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో డాక్టర్ల సూచనలతో, అంబులెన్స్లోనే ప్రసవం నిర్వహించారు. సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో నిషా భాను పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. అనంతరం తల్లి, శిశువును సురక్షితంగా ఉప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. ప్రస్తుతం తల్లీబిడ్డలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితిలో చాకచక్యంగా స్పందించి సురక్షిత ప్రసవం జరిపిన ఉప్పల్ 108 అంబులెన్స్ సిబ్బంది నాగరాజు, ఉపేందర్ల సేవలను కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రశంసించారు. వారి సమయస్ఫూర్తి కారణంగా తల్లీబిడ్డలు సురక్షితంగా ఉండటంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# పాలమూరులో కాంగ్రెస్ నిరసన

- మహబూబ్ నగర్ లో ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా

జయభేరి, దేవరకద్ర :

న్యూస్ పేపర్ లీకేజీ పెట్రోల్ డీజిల్ ధరల పెంపు సిపిఎఫ్ వైఫల్యం రూపాయి పత్రంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మహబూబ్ నగర్లో బుధవారం ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమాలను నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కదం తొక్కారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అశోక్ టాకీస్ చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడంతోపాటు ధర్నా కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, అమాయక విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు వంత పడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు.రాహుల్ గాంధీ హెచ్చరించినట్లుగా ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత బిజెపి ప్రభుత్వం విడతలు, విడతలు గా నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలను పెంచిందని, తద్వారా పెట్రోల్ పై 7 రూపాయలు 50 పెంచిందని, గ్యాస్ ధరలను రెండుసార్లు పెంచి, సామాన్యుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో ఓటు చోరీ, ప్రస్తుతం సీట్ చోరీకి పాల్పడిందన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ను తిరస్కరించడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా ఎమ్మెల్యే జీఎంఆర్ అభివర్ణించారు. త్వరలో ఎస్ ఐ ఆర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం. శ్రీనివాస రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెదుల్లా కొత్వాల్, మేయర్ మమత శ్రీనివాస్ ముదిరాజ్, డిప్యూటీ మేయర్ యం.సురేందర్ రెడ్డి, మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









## గ్రామ మహిళ కాంగ్రెస్ కమిటీల నియామకం

జయభేరి, తుర్కపల్లి, జూన్ 10 :

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ మహిళ కాంగ్రెస్ కమిటీలను నియమించారు. ఇంద్రనగర్ గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా మోరా అనిత, గంధ మల్ల మహిళా అధ్యక్షురాలుగా సాప మమత, వీరారెడ్డిపల్లి మహిళా అధ్యక్షురాలుగా ఉట్కూరి గోదావరి, కొండాపురం గ్రామ మహిళా అధ్యక్షురాలుగా దొరికిన జ్యోతిలను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేంద్రరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా ప్రచార కార్యదర్శి భూక్య రాజారాం నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, సర్పంచులు బొత్త రాములు, తునికి లక్ష్మీరామిరెడ్డి, దొనికెన రేణుక వెంకటేష్, శివరాత్రి లావణ్య జహంగీర్ పాల్గొన్నారు.

## టీబి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

జయభేరి, తుర్కపల్లి, జూన్ 10 :



టీబి వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ బొత్త రాములు, పి.హెచ్.సి డాక్టర్ రుచిరా రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ లు అన్నారు. బుధవారం తురకపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంధ మల్ల గ్రామంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమాన్ని ఎన్సిడి మధుమేహం, రక్తపోటు, తదితర అంటువ్యాధుల స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బొత్త రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో పరీక్షలు నిర్వహించడం తగిన చికిత్స అందించడం ద్వారా టీవీ వ్యాధి రహిత భారత దేశ లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు. ఇట్టి విషయంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు క్షయ వ్యాధి లక్షణాలు నివారణ చర్యలు ఉచిత పరీక్షల గురించి వివరించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధుమేహము రక్తపోటు అంటువ్యాధుల నివారణ కోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందస్తు స్క్రీనింగ్ సకాలంలో చికిత్స ఆరోగ్యవంతమైన టీబి రహిత సమాజ నిర్మాణానికి మన అందరి సహకారం అవసరమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు ,పంచాయతీ కార్యదర్శి దార మహేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి బస్వాయపల్లిలో గ్రామసభ



జయభేరి, దేవరకద్ర :

వచ్చేది వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ సీఈవో వెంకట్ రెడ్డి సూచించారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు సీఈవో వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామస్తులు పారిశుద్ధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీనివాసరావు తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శి జయసుధ, సర్పంచ్ శివకుమార్, ఉపసర్పంచ్ గోవర్ధన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విక్రవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు ఫక్రుద్దీన్, సురేష్, రాధ, పద్మమ్మ, రాజు, రవి, పాఠశాల ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ తదితర గ్రామస్తులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవరకద్రలో వార్డు సభలు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మునిసిపాలిటీ పరిధిలోని 3, 11, 12 వార్డులకు సంబంధించిన వార్డు సభలను స్థానిక ఎంఆర్ పి ఎస్ ప్రైమరీ పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు.స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ సభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు హాజరయ్యారు. అలాగే 11వ వార్డు కౌన్సిలర్ వద్దే రాధ కొండల్ ఈ సభలో పాల్గొని, తమ వార్డు పరిధిలోని అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సభలో చైర్పర్సన్ మరియు కమిషనర్ గారు మాట్లాడుతూ.. వార్డుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా మున్సిపాలిటీ పనిచేస్తోందని, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వార్డు సభల ద్వారా ప్రజలకు, పాలకమండలికి మధ్య సమన్వయం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డుల పరిధిలోని కాలనీల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

## ఘనంగా కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్

జయభేరి, దేవరకొండ :



దేవరకొండ పట్టణం PPR ఫంక్షన్ హాల్ లో JKA SHOTOKAN INDIA అసోసియేషన్ దేవరకొండ కరాటే మాస్టర్ శ్రీను వారిచే RK సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంకు ముఖ్య అతిదులుగా BRS రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ స్థానిక CI వెంకటరెడ్డి, SI రాజు, ఎక్సజ్ SI నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా విచ్చేసినారు. తెలంగాణ, ఆంధ్ర cheif Examiner రాపోలు సుదర్శన్ వారి సమక్షంలో ఈ యొక్క బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అధ్యంతం చూపారులను ఆకర్శించింది. ఈ సందర్భంగా CI వెంకటరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి కరాటే అనేది ఆత్మ రక్షనే కాకుండా క్రమశిక్షణ, ఏకగ్రత, మానసికస్తర్యం పెంపోందిస్తాయి కానీ నేర్చుకున్న విద్యార్థులు విద్యను తప్పుగా వాడకూడదని చెప్పి విద్యార్థులకు సర్టిఫికెట్స్, బెల్ట్ ప్రధానం చేసినారు. BRS నాయకులు వడ్త్య రమేష్ నాయక్ మాట్లాడుతూ.. కరాటే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. కరాటేలో మెలుకువలు నేర్చుకొని ఈ యొక్క నియోజకవర్గంకు మంచి పేరు గుర్తింపు రావాలని కోరుకుంటు కరాటే స్టూడెంట్స్ కు వారి ప్రాక్టీస్ చేసుకోవాడికి కరాటే కిట్స్ కోసం నా నుండి సహాయ సహకారం ఉంటుంది అని తెలియజేసినారు.అదే విధంగా నా వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు Rk ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణకు ఉంటాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమం కు 9వ వార్డ్ కౌన్సిలర్ ముఖ్య సలహాదారులు ముత్యాల రవి, సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజన్, మాస్టర్ నాగరాజు ఫౌండేషన్ ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్ ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఇరగదిండ్ల రామకృష్ణ, చంద్రకళ,గుండాల వెంకట్ యాదవ్, డాన్స్ మాస్టర్ జగన్, కబడ్డీ కోచ్ చరణ్, కొండ ప్రేమ్ కుమార్, సైదులు మాస్టర్ సంధ్య మాస్టర్ వెంకటేష్ మాస్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పున్న రామకృష్ణ ముఖ్య అతిధులకు, సభ్యులకు తల్లితండ్రులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

## ఘనంగా దేవరకద్ర ఎస్ఐ జన్మదిన వేడుకలు



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్ఐ నాగన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచ్ లు, నాయకులు వచ్చి ఎస్ఐకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 8వ వార్డ్ లో కౌన్సిలర్ అజయ్ చంద్ర ఆధ్వర్యంలో వార్డ్ సభ

జయభేరి, దేవరకొండ :

దేవరకొండలో 8వ వార్డ్ కౌన్సిలర్ అజయ్ చంద్ర ఆధ్వర్యంలో వార్డ్ సభ ఘనంగా నిర్వహించటం జరిగినది. సభలో వార్డ్ ప్రజలు పాల్గొని వారి సమస్యలు మరియు అభివృధి పనుల గురించి మాట్లాడుకోవటం జరిగినది. ఈ సభలో కౌన్సిలర్ అజయ్ చంద్ర ముందు వచ్చే వర్షాకాలం లో ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి బాధ్యతలు వహించాలని, తడి చెత్త, పొడి చెత్త ను ఎలా సేకరించి మున్సిపల్ ఆటో వాళ్ళకి అప్పగించాలనీ అలాగే వర్షపు నీటి సంరక్షణ, కలువల శుభ్రత, వర్షపునీటి సంసిధత, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, సీసీ రోడ్స్ స్ట్రీట్ లైట్స్ మరియు మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు, ఏఈ రాజు కొన్ని సూచనలు వార్డ్ ప్రజలకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ రాజు , కోఆప్షన్ మెంబర్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ , వార్డ్ ఆఫీసర్ పద్మ , ఆర్.పి మణెమ్మ , లైన్మ్యాన్ ఠాగూర్ వార్డ్ లోని ముఖ్యులు పెద్దలు తదితరులు పాల్గొనారు.

## 8, 9, 10 వార్డులలో డ్రైనేజీ పనులు ప్రారంభం



- సర్పంచ్ యుగేందర్ రెడ్డి

జయభేరి, కొండమల్లేపల్లి :

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వాసవి కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. చాలా కాలంగా ఈ కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించనుంది. గతంలో వర్షాకాలంలో కాలనీలోని వీధులన్నీ మురుగునీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దోమల బెడద, దుర్వాసనతో కాలనీలో వాతావరణం గణనీయంగా దెబ్బతినేది. పాదచారులు, వాహనదారులు నడవడానికి కూడా కష్టంగా ఉండేది. ప్రస్తుత పరిస్థితి ప్రస్తుతం డ్రైనేజీ పనులు శరవేగంగా పూర్తి అవుతుండడంతో కాలనీ రూపురేఖలు మారిపోయాయి. వర్షపు నీరు సాఫీగా వెళ్లిపోతుండడంతో వీధులు శుభ్రంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. పబ్లిక్కు, వాహనాలకు రాకపోకలు సులభతరమయ్యాయి.

### కాలనీవాసుల హర్షం

డ్రైనేజీ పనులు చేపట్టి కాలనీకి కొత్త శోభ తెచ్చిన సర్పంచ్ యుగేందర్ రెడ్డి ఉపసర్పంచ్ కొణిదాల పద్మ వెంకటయ్య సంబంధిత వార్డు సభ్యులకు బిజిలి లింగం కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చాలా ఏళ్లుగా మేము పడుతున్న బాధలు తీరాయి. కాలనీ ప్రజలు సర్పంచుకు ఉప సర్పంచ్ కు వార్డ్ మెంబర్స్ కు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ కు జన్మదిన శుభాకాంక్షలు

- డా. యేకుల రాజారావు



జయభేరి, దేవరకొండ :

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాస్ నేత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ డా. యేకుల రాజారావు నల్లగొండలోని వారి నివాసంలో.బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా డా. రాజారావు పున్న కైలాస్ నేత కి పుస్తకాలను బహుకరించి, ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగయ్య బోయిని చంద్రమౌళి, యేకుల సురేష్, పంబాల పర్వతాలు తదితరులు పాల్గొని పున్న కైలాస్ నేత కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం సేవ సదన్ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా నక్క వెంకటేష్ యాదవ్ కార్యదర్శిగా చిలువేరు శ్రీనివాసులు (డిష్) కోశాధికారిగా తాడూరు సత్యం ను ట్రస్ట్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా వనం చంద్రమౌళి రిటైర్డ్ టీచర్, గుద్దేటి జంగయ్య రిటైర్డ్ టీచర్, రఘు రాములు రిటైర్డ్ వార్డెన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు గురుస్వామి చిలువేరు చంద్రమౌళి మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు గురు స్వామి ,సోమ నరేందర్, బుడిగె రవీందర్ గౌడ్, చేదేళ్ల వెంకటేశ్వర్లు ,రాచమల్ల వెంకటేశ్వర్లు ,గార్లపాటి ఎల్లయ్య ,గుడి దేవుని మురళి గౌడ్, వాసా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ గార్లపాటి దామోదర్, పగిడిమర్రి రఘురాములు కర్నాటి జనార్ధన్, నీలా సంజీవ్ కుమార్, మాదిని సంధ్యారెడ్డి, సంగిశెట్టి జోష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కత్రినా ఒత్తైన జుట్టు సీక్రెట్..

తన పొడవైన, ఒత్తయిన మెరిసే జుట్టుకి సంబంధించిన ఫోటోలను బాలీవుడ్ నటి, కత్రినా కైఫ్ తరచూ సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేస్తుంటారు. ఇటీవల తన భర్త, నటుడు విక్కీ కౌశల్ పుట్టిన రోజు సందర్భంగా టూర్‌కి వెళ్లినప్పుడు కూడా ఆమె తన ఫోటోలను షేర్ చేశారు. ఆ ఫోటోల్లో ఎప్పటిలాగే.. కత్రినా ఆకర్షణీయమైన జుట్టు అందరినీ ఆకట్టుకుంది. మీ జుట్టు అంత ఒత్తుగా, పొడవుగా ఎలా అంటూనే.. మా హెయిర్ కూడా మీలా ఉండాలంటే ఏం చేయాలో కాస్త చెప్పండి అంటూ పోస్టులు వెల్లువెత్తాయి. దీంతో తన పొడవైన, ఒత్తైన జుట్టు సీక్రెట్ ఖరీదైన సెలూన్ ట్రీట్‌మెంట్ కానీ విలాసవంతమైన హెయిర్ ప్రొడక్ట్ కాదని.. ఇంట్లో తన అత్తగారు వీణా కౌశల్ తయారు చేసిన నేచురల్ హెయిర్ ఆయిల్ అని కత్రినానే స్వయంగా అసలు విషయం చెప్పేసారు. మరి ఆ హెయిర్ ఆయిల్ ఏంటి? దానిని ఎలా తయారు చేస్తారు? అందులో ఉపయోగించే పదార్థాల స్పెషాలిటీ ఏంటో చెప్పారు. తన అత్తగారు ఉల్లిపాయ, ఉసిరి, అవకాడోతో పాటు మరికొన్ని పదార్థాలతో నూనెను తయారు చేస్తారట. ఆ ఆయిల్‌ని జుట్టుకు ముందుకు బాగా మర్దన చేస్తానని, తన కురుల పోషణకు అది చాలా అద్భుతంగా పనిచేస్తుందనీ కత్రినా అన్నారు. ఉసిరికాయలో విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. జుట్టును బలోపేతం చేయడానికి, జుట్టు సంరక్షణకు దివ్య ఔషధంలా పనిచేస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని అరికట్టి, కుదుళ్లను బలపరుస్తుంది. అంతేకాకుండా తొందరగా తెల్లబడకుండా మంచి నిగారింపును ఇస్తుంది. ఉల్లిపాయ రసం జుట్టు కుదుళ్లకు పోషణ ఇస్తుంది. ఉల్లిపాయ రసంలోని సల్ఫర్ కెరాటిన్ జుట్టును బలంగా, ఒత్తుగా మారడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు రాలడాన్ని అరికడుతుంది. అవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, పాలీఅన్‌శాచురేటెడ్, మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్ల కారణంగా జుట్టుకు లోతైన పోషణ, తేమ లభిస్తుంది సహజ కండిషనర్‌గా పని చేసి చుండ్రు సమస్యను తగ్గించి జుట్టుకు సహజమైన మెరుపును ఇస్తుంది. జుట్టు నల్లగా పొడవుగా ఉండాలంటే జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు అంటారు. విటమిన్ బీ12, ఐరన్, విటమిన్ సీ లోపం వల్ల జుట్టు త్వరగా తెల్లగా అవుతుంది. కాబట్టి ఉసిరికాయ, కరివేపాకు, నల్ల నువ్వులు, పాలకూర, మునగాకు వంటివి రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రొటీన్లు అధికంగా ఉండే గుడ్లు, పప్పుధాన్యాలు తీసుకోవడం ద్వారా కూడా జుట్టు కుదుళ్లు బలంగా ఉంటాయి. అలాగే కెమికల్ షాంపూలకు బదులు ఉసిరి, శీకాయ, మైల్డ్ షాంపూలను ఉపయోగించాలి.



# గుబాళించిన మట్టిపరిమళం

## దర్శకదిగ్గజం భారతీరాజా అస్తమయం

సమాజం తాలూకు భిన్న సామాజిక పార్శ్యాల్ని, మానవ సంబంధాల్లోని సున్నితత్వాన్ని, చీకటి కోణాల్ని మనోవిశ్లేషణాత్మక ధోరణిలో వెండితెర దృశ్యమానం చేసి విలక్షణ కథకుడిగా పేరు తెచ్చుకున్నారాయన. దక్షిణాది సినీ యవనికపై తనదైన ముద్రను వేసిన దర్శకదిగ్గజం భారతీరాజా (84) బుధవారం వేకువజామున చెన్నైలో కన్నుమూశారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భారతీరాజా అంత్యక్రియల్ని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని తమిళనాడు సీఎం విజయ్ ప్రకటించారు. భారతీరాజా అసలు పేరు చిన్నసామి పెరియమాయ తేవర్. 1941 జూలై 17న తమిళనాడు తేని జిల్లా అల్లినగరంలో జన్మించారు. సుప్రసిద్ధ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి మీద ఆరాధనా భావంతో సినీరంగంలోకి వచ్చిన తర్వాతే తన పేరును భారతీరాజాగా మార్చుకున్నారు. బాల్యం నుంచి కళలు, కవిత్వం పట్ల అనురక్తి కలిగిన భారతీరాజా తొలుత కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్ వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పి.పుల్లయ్య, ఎస్.కృష్ణన్ నాయర్, ఏ.జగన్నాథన్ వద్ద అసోసియేట్‌గా, కో డెరెక్టర్‌గా పలు చిత్రాలకు పనిచేశారు. నాలుగు భాషలకు చెందిన దిగ్దర్శకులతో పనిచేయడం వల్ల వారి సృజనాత్మక శైలి, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానాలను సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు. సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 40కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించి ఎన్నో అవార్డులను అందుకున్నారు భారతీరాజా. వివిధ విభాగాల్లో ఆరు జాతీయ చలనచిత్ర అవార్డులను స్వీకరించారు. 'సీతాకోకచిలుక' చిత్రానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు అందుకున్నారు. నాలుగు ఫిలింఫేర్ అవార్డులతో పాటు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ విభాగాల్లో 6 అవార్డులను అందుకున్నారు. 2004లో భారతప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. భారతీరాజా తన సినిమాలకు ఎక్కువగా పల్లెటూరి నేపథ్యాన్నే ఎంచుకున్నారు. అక్కడి ప్రాకృతిక సౌందర్యాన్ని తెరపై చూపిస్తూ, అమాయకులైన గ్రామీణులు, వారి జీవన సంఘర్షణను ఇతివృత్తాలుగా తీసుకొని అద్భుత చిత్రా ల్ని తెరకెక్కించారు. కెరీర్ ఆరంభంలో కేవలం గ్రామీ ణ నేపథ్య చిత్రాలు తీస్తారనే పేరు రావడంతో దానిని బ్రేక్ చేస్తూ 'సిగప్పు రోజాక్కల్' '(ఎర్రగులాబీలు) అనే సైకలాజికల్ థ్రిల్లర్ సినిమా తీశారు. కమల్‌హాసన్, శ్రీదేవి నటించిన ఈ సినిమా తమిళంతో పాటు తెలుగులో కూడా అద్భుత విజయాన్ని సాధించింది. ఆ తర్వాత భారతీరాజా 'నిళల్గల్' 'టిక్ టిక్ టిక్' వంటి విభిన్న కథా చిత్రాలతో బహుముఖప్రజ్ఞను చాటుకున్నారు. అయితే గ్రామీణ కథావస్తువులే దర్శకుడిగా ఆయనకు కీర్తిప్రతిష్టల్ని తెచ్చిపెట్టాయి. పల్లెటూరి ప్రేమకథలతో పాటు సాంఘిక అసమానతలు, కుల వివక్షణ చర్చిస్తూ సామాజిక ప్రయోజనాత్మక చిత్రాలతో దర్శకుడిగా దక్షిణాది సినిమాపై తనదైన సంతకాన్ని లిఖించారు భారతీయరాజా..

# ఎవరికీ తట్టని ఆలోచన!



లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సింగ్ గీతం'. ప్రముఖ నిర్మాత నాగ్‌అశ్విన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తొలిటికెట్‌ను అగ్ర దర్శకుడు రాజమౌళి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాత నాగ్‌అశ్విన్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్‌తో కలిసి ప్రత్యేకంగా ముచ్చటించారు. రాజమౌళి మాట్లాడుతూ 'ఈ సినిమా ఐడియాను నా సోదరుడు కీరవాణి ద్వారా 1995లో విన్నాను.

తొలిసారి ఈ కథ విని ఆశ్చర్యపోయాను. ఇది పూర్తిగా ఎవరికీ తట్టని ఆలోచనగా అనిపించింది. ఇంత వినూత్నమైన కథను తెరపైకి తీసుకురావడానికి అంతే వినూత్నంగా ఆలోచించే వ్యక్తి కావాలి. ఆ పని చేయడానికి నాగ్‌అశ్విన్ సరైన వ్యక్తి' అని అన్నారు. ప్రేక్షకులు వెండితెరపై చూసి ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన చిత్రమిదని నాగ్‌అశ్విన్ అన్నారు. ఈ సినిమా కోసం ముందుగానే సంగీత ప్రపంచాన్ని నిర్మించామని, ఈ ప్రక్రియలో వందలాది ట్యూన్స్ కంపోజ్ చేశామని సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తెలిపారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారుల మధ్య బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ రజతోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని సోమవారం జూన్ 22 న సాయంత్రం హైటెక్ సిటీలోని నొవాటెల్ హోటల్ లో నిర్వహిస్తున్నామని నందమూరి బాలకృష్ణ వెల్లడించారు. ఈరోజు హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమ వివరాలను నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారు మాట్లాడుతూ 2000 వ సంవత్సరములో ప్రారంభమైన సంస్థ 25 సంవత్సరములు పూర్తి చేసుకొని ముందుకు సాగుతోందని ప్రస్థానాన్ని వివరించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు, బసవతారకం లో ఆశయాల మేరకు నడపడం జరుగుతోందని అంటూ గత సంవత్సర కాలంగా రజతోత్సవ వేళ పలు కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఈ రజతోత్సవ కార్యక్రమాల ముగింపు ఈ నెల 22 న నిర్వహించబోయే భారీ కార్యక్రమంతో ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి జె పి నడ్డా, కేంద్ర ఆరోగ్య శాఖామాత్యులతో పాటూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రులు విశిష్ట అతిదులుగా హాజరుకానున్నారని తెలిపారు. వీరితో పాటూ కేంద్ర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన నాయుడు, కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్, తెలంగాణా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ లు హాజరుకానున్నారని బాలకృష్ణ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా 25 సంవత్సరముల గడిచిన కాలాన్ని అవలోకనం చేసుకొంటూ భవిష్యత్తులో హైదరాబాదు హాస్పిటల్ వద్ద నిర్మించనున్న సరికొత్త నార్త్ బ్లాక్ మరియు అమరావతిలోని తుళ్లూరు వద్ద నిర్మించనున్న హాస్పిటల్ ను అనుకొన్న గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణంతో పాటూ నడపడానికి గత 25 సంవత్సరములుగా సహకరించిన వారందరినీ గుర్తుకుతెచ్చుకొని వారి స్పూర్తితో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. లభాపేక్ష లేకుండా సంస్థ నిర్వహించడం జరుగుతోందని, భవిష్యత్తులోనూ ఇదే పంథాలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. మీడియా సమావేశానికి ముందుగా హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలలో బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ తో పోరాడుతున్న చిన్నారుల మధ్య సంస్థ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేసి వారితో పంచుకొన్నారు. అనంతరం చిన్నారులకు బొమ్మలు , ఇతర బహుమతులు అందజేశారు. అనంతరం హైదరాబాదుకు చందిన సీతారామారాజు హాస్పిటల్ కు అందించిన లక్షరూపాయాల విరాళాన్ని స్వీకరించారు. తర్వాత త్రివేణి, కృష్ణవేణి స్కూల్లకు చెందిన విద్యార్థి, విద్యార్థిణులు క్యాన్సర్ రోగుల సహాయార్థం సేకరించిన లక్షా వెయ్యి నూట పదహారు రూపాయాల విరాళాలాన్ని యాజమాన్యం, పిల్లలు నందమూరి బాలకృష్ణ అందజేశారు. అమరావతిలోని తుళ్లూరు వద్ద నిర్మాణమవుతున్న నూతన హాస్పిటల్ నిర్మాణానికి కాకర్ల రాఘవేంద్ర రావు అందించిన పది లక్షల రూపాయాల విరాళాన్ని చెక్కు రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా చిన్నారులు చేస్తున్న మంచి పనిని ప్రశంసించారు. పుట్టిన రోజులు శుభాకాంక్షలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేస్తూ రానున్న రోజులలో మరింత ఉత్సాహంగా పని చేసేందుకు భగవంతుడు అవకాశమివ్వాలని కోరుకున్నారు.



# జాన్వీ కపూర్‌కు మరో భారీ అవకాశం..

ప్రస్తుతం వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్న జాన్వీ కపూర్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. 'పెద్ది' చిత్రం తర్వాత ఆమె ఓ భారీ స్థాయి భయానక కథా చిత్రంలో నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు రాహి అనిల్ బర్వే దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ జియో స్టూడియోస్ నిర్మించనుంది. ప్రస్తుతం జాన్వీ కపూర్‌తో చర్చలు తుది దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. కథ, పాత్రలు, ఇతర నటీనటుల వివరాలను మాత్రం చిత్ర బృందం గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించే ఆలోచనలో నిర్మాతలు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్ ఈ చిత్రంలో నటిస్తే, ఆమె కెరీర్‌లో మరో విభిన్నమైన ప్రాజెక్ట్ చేరినట్లే అవుతుంది. ఇప్పటికే పలు భారీ చిత్రాల్లో నటిస్తూ తన స్థాయిని పెంచుకుంటున్న ఆమెకు ఈ సినిమా మరో కీలక మైలురాయిగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీనటులు, సాంకేతిక నిపుణులు లేదా కథాంశంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ జాన్వీ కపూర్ – రాహి అనిల్ బర్వే కాంబినేషన్‌పై వస్తున్న వార్తలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, 'తుంబాడ్' విజయంతో భయానక చిత్రాల దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందిన రాహి అనిల్ బర్వే ప్రస్తుతం మరికొన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం. దీంతో ఆయన నుంచి రాబోతున్న ఈ కొత్త భయానక చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**